క్లుప్తంగా

విద్యుత్ ఉద్యోగుల ధర్నా

భైంసాటౌన్: తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ తెలంగాణ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్ 82 నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సంఘం పిలుపు మేరకు భైంసాలోని డివిజన్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ఆర్టిజన్లకు వన్‌టైం సెటిల్మెంట్ కింద కన్వర్షన్ చేయడంతోపాటు మరో 29 డిమాండ్లను పరిష్కరించాలని యూనియన్ తరఫున విన్నవించినా యాజమాన్యం స్పందించలేదన్నారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. డివిజన్ నాయకులు వెంకటేశ్, డివిజన్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి పోశెట్టి, ఉపాధ్యక్షుడు సాయినాథ్ ఉన్నారు.

నర్సరీ పరిశీలన

తానూరు: మండలంలోని ఉమ్రి(కే)లో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని మంగళవారం ఈజీఎస్ ఏపీవో గంగాధర్ పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పల్లె ప్రకృతివనం సందర్శించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి వినయ్‌కుమార్, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వైకుంఠరథం అందజేత



రథం అందిస్తున్న దాతలు

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామానికి చెందిన కొల్లూరి శ్రీనివాస్, చంద్రహాస్‌లు మంగళవారం సుమారు రూ.2.50లక్షల విలువైన వైకుంఠరథాన్ని గ్రామ పంచాయతీకి అందజేశారు. తమ తండ్రి కొల్లూరి లింగయ్య జ్ఞాపకార్థం.. గ్రామస్తులు అంత్యక్రియల సమయంలో ఇబ్బంది పడకుండా వైకుంఠరథం అందినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం దాతలను శాలువాలతో సన్మానించారు.

చెక్కులు పంపిణీ

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 20 మందికి కల్యాణలక్ష్మి, ఆరుగురికి షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ శ్రీకాంత్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మక్బుల్, పోశెట్టి, గోవింద్‌రాజు, ప్రవీణ్‌పటేల్, సుధాకర్, ఆర్‌ఐ వేణుగోపాల్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

తానూరు: మండల కేంద్రంలోని భవిత విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం దివ్యాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. 22 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించినట్లు ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతి మంగళవారం శిబిరం నిర్వహిస్తామని.. దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐఆర్‌టీ భూమన్న, రాము, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలు వినియోగించుకోవాలి

కడెం: మైనార్టీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో లింబాద్రి అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ రుణాల ఎంపిక కోసం మంగళవారం మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్‌లో సర్పంచ్ గంగన్న అధ్యక్షత న గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో సమక్షంలో రుణాలు అందించే లబ్ధిదారులను ఎంపిక చేశారు. జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్‌రెడ్డి, ఎల్‌హెచ్‌సీఎస్ గౌరవ అధ్యక్షుడు కిషన్‌నాయక్, కార్యదర్శి మనోజ్ ఉన్నారు.

శుభ్రత అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న సీడీపీవో శ్రీమతి

లోకేశ్వరం: విద్యార్థులు బాల్యం నుంచే వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని ఐసీడీఎస్ ముధోల్ సీడీపీవో శ్రీమతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. సీడీపీవో మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించి చదువుపై దృష్టి సారించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పథకాలను వివరించారు. ప్రిన్సిపాల్ అనసూయ, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, టీచర్ సురేఖ ఉన్నారు.

క్రీడాకారిణికి చేయూత

సాక్షి ఎఫెక్ట్..

ఖానాపూర్: పట్టణానికి చెందిన అండర్ ఆర్మ్ క్రీడాకారిణి నిఖిత అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు భారత జట్టుకు ఎంపికైంది. దీంతో క్రీడాకారిణి దీన స్థితి తెలుసుకున్న సాక్షి గత నెల 23న 'చేయూత కోసం క్రీడాకారిణి ఎదురుచూపు' శీర్షికన కథనం ప్రచురించింది. దీంతో దాతలు స్పందిస్తున్నారు. తాజాగా ఖానాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పంబాల భీమేశ్వర్, ముదిరాజ్ సంఘసభ్యులు రూ.10వేలు నిఖితకు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు జక్కుల నాగరాజు, బుచ్చన్న, లక్ష్మినర్సయ్య, తదితరులు ఉన్నారు.

లంబాడాల ఆరాధ్యదైవం సేవాలాల్

- సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగిస్తున్న గిరిజనులు
- నేడు సేవాలాల్ జయంతి
- వారం రోజులపాటు వేడుకలు



సేవాలాల్ మహారాజ్



వేడుకలకు సిద్ధమవుతున్న కుభీర్ సేవాలాల్ మందిరం



తీజ్ వేడుకల్లో లంబాడాలు (ఫైల్)

కుభీర్: తమకు బంగారు బాట చూపిన సంత్ సేవాలాల్ మహారాజ్‌ను తమ ఆరాధ్య దైవంగా భావించి ఏటా వారి జయంతిని పండుగలా నిర్వహిస్తారు లంబాడాలు. గిరిజను(లంబాడా)లకు హైందవ ధర్మం గొప్పతనం వివరించి.. బంజారా ఔనత్యం ప్రపంచానికి చాటేలా సేవాలాల్ అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో వారిని స్మరిస్తూ ఏటా జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు లంబాడాలు.

అధికారికంగా జయంతి..

రాష్ట్రప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని అధికారికంగా నిర్వహించనుంది. నేటి నుంచి వారం రోజులపాటు వేడుకలను నిర్వహిస్తారు.

ప్రత్యేక వేషధారణ..

లంబాడాలు రాజస్తాన్ నుంచి వలస వచ్చి కొండల సమీపంలో ఇళ్లు నిర్మించుకొని పశువులను మేపుకుంటూ జీవనం సాగించేవారు. విలక్షణమైన ఆభరణాలు, దుస్తులు ధరించడం వీరి ప్రత్యేకత. అప్పటి నుంచి తమ సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తూ ఇతర మతాల వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవాలాల్ మహారాజ్, దండీమేరామయాడిలను పూజిస్తూ లంబాడాలు ఏటా తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. దసరా పండుగకు ముందు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకలో పెళ్లి కాని బంజారా యువతులు పాల్గొని.. తమకు వివాహం కావాలని మొక్కుకుంటారు. హోళీ పండుగకు ముందు సైతం దుండ్ పండుగ నిర్వహిస్తారు. వీరు జగదాంబ మాతను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.

సేవాలాల్ చరిత్ర ఇదీ..

సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సమీపంలో గుత్తిబల్లారిలో భీమానాయక్-దర్మిని దంపతులకు జన్మించగా 1806 డిసెంబర్ 4న మరణించాడు. ఆయన సమాధి మహారాష్ట్రలోని వసీంనరగ్ జిల్లా మనోరా తాలుకా పొరదేవి గ్రామంలో ఉంది. ఈ ప్రాంతాన్ని పవిత్రస్థలంగా భావించే గిరిజనులు వారి సమాధితోపాటు అక్కడున్న జగదాంబ మాతను దర్శించుకుంటారు. బ్రిటిష్, ముస్లిం పాలకుల కాలంలో బంజార సమాజం అనేక ఇబ్బందులకు గురైంది. అలాంటి పరిస్థితుల్లో జన్మించిన సేవాలాల్.. లంబాడాలను సన్మార్గంలో పయనించేలా చర్యలు తీసుకున్నారు. కొంతకాలం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ వద్ద స్థావరం ఏర్పరుచుకొని శిష్యులకు మార్గదర్శనం చేశాడు. జంతుబలిని వ్యతిరేకిస్తూ.. మద్యం, మాంసానికి దూరంగా ఉండాలని చెప్పేవారు. గోసంరక్షణ, అహింసా పద్ధతులు పాటించాలని శిష్యులకు బోధించేవారు.

ధర్మ గురువుగా రామారావ్ మహారాజ్..

రామారావ్ మహారాజ్ 1935లో గురుపౌర్ణమి రోజున జన్మించారు. సేవాలాల్ మహారాజ్ తర్వాత గిరిజన సమాజానికి మార్గదర్శనం చేశారు. ఈయన పొరాదేవి కేంద్రంగా భారతదేశం తిరుగుతూ గిరిజనుల్లో చైతన్యం తీసుకొచ్చారు. వీరి మరణం తర్వాత ఆయన కుమారుడు బాబుసింగ్ మహారాజ్ లంబాడాలకు మార్గదర్శనం చేస్తున్నారు.

సందడిగా గడుపుతాం



మా లంబాడా భాష, సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుకుంటున్నాం. తీజ్, దుండ్ పండుగలతోపాటు ఇతర శుభకార్యాల సమయంలో అందరం ఒకచోట కలిసి సందడిగా గడుపుతాం.

– సుధామ్, సేవాలాల్ మందిరం పూజారి, కుభీర్

పిల్లలకు నేర్పిస్తున్నాం



ప్రస్తుతం కొందరు తమ సంప్రదాయాలను పట్టించుకోవడం లేదు. డబ్బు వెంట పరుగు తీస్తున్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు సంస్కృతి నేర్పిస్తున్నాం. మా భావితరాల వారు కూడా మా ఆచారాలను కొనసాగిస్తారనే నమ్మకం ఉంది.

– జాదవ్ వసంత్, కుభీర్‌తండా

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : రైటర్ పద్మభూషణ్
నారాయణ: అమిగోస్
వెంకటేశ్: వాల్తేరు వీరయ్య

బీజేపీతోనే ప్రజా సమస్యలు పరిష్కారం

- ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్
- గ్రామాల్లో సాగుతున్న ప్రజాగోస- బీజేపీ భరోసా



ఖానాపూర్: మాట్లాడుతున్న మాజీ ఎంపీ రమేశ్

ఖానాపూర్: బీజేపీ అధికారంలోకి వస్తేనే తెలంగాణలో అభివృద్ధి జరిగి.. ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని మస్కాపూర్ గ్రామంలో శక్తికేంద్రం ఇన్‌చార్జి బాశెట్టి శివ, సహ ఇన్‌చార్జీ ఇనుముల స్వామి, మండల అధ్యక్షుడు టేకు ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్‌కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. అజ్మీరా హరినాయక్, నాయిని సంతోశ్, పందిరి మోహన్, బుచ్చన్న, మల్లయ్య, రవీందర్‌రెడ్డి, అనిల్‌రావు తదితరులు ఉన్నారు.

అప్పుల తెలంగాణగా మార్చారు

లక్ష్మణచాంద: బంగారు తెలంగాణ అని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా సీఎం కేసీఆర్ మార్చారని బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం సోన్ మండలం మాదాపూర్‌లో నిర్వహించిన ప్రజా గోస-బీజేపీ భరోసా అనే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మేకల మల్లేశ్ యాదవ్, సాయరెడ్డి, నవీన్, మురళి, ప్రేమ్‌కుమార్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సాగర్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని కుస్లీ గ్రామంలో ప్రజాగోసా-బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో బీజేపీ నాయకులు, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ మాట్లాడారు. కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీగా ఉన్న ప్రజలకు విముక్తి కల్పించేందుకే ప్రజా గోసా-బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించి బీజేపీ అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి గంగాధర్, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, మండలాధ్యక్షుడు అర్జున్ ఠాకూర్, సాగర్, కిశోర్, నరేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఎదుర్కొనలేకే అసత్య ప్రచారం

నిర్మల్‌చైన్‌గేట్: రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను తట్టుకోలేక బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఏకమై.. బీజేపీ అధికారంలోకి రాకుండా చూస్తున్నాయని ఆ పార్టీ నాయకులు రావుల రాంనాథ్ అన్నారు. నిర్మల్‌లోని బాగులవాడ హనుమాన్ చౌరస్తాలో మంగళవారం సాయంత్రం బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిసెమ్మె రాజు, పట్టణ అధ్యక్షుడు అరవింద్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి అల్లం భాస్కర్, అరుణ్, సాయిరాం, రాజేందర్, రాజేందర్, రాము పాల్గొన్నారు.

ఉన్నత చదువులతోనే గుర్తింపు

- ఎమ్మెల్యే రేఖానాయక్



మెటీరియల్ అందిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: ఉన్నత చదువులతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం దక్కుతాయని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏఎంకే ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాలకు చెందిన పదోతరగతి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం గోసంపల్లె పంచాయతీ పరిధిలోని నడింపల్లె గ్రామంలో రేణుక ఎల్లమ్మ జాతరకు హాజరై పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ.మూడు లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ కలీల్, పుప్పాల శంకర్, రాజగంగన్న, పరిమి సురేశ్, కొక్కుల ప్రదీప్, శ్రీనివాస్, శంకర్, సంతోశ్, శ్రావణ్, గజేందర్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్టు



లక్ష్మణచాంద పోలీస్‌స్టేషన్‌లో టీచర్ల నినాదాలు

లక్ష్మణచాంద: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న మండలంలోని ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామం వద్ద వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారు మాట్లాడుతూ తమకు హెల్త్‌కార్డులు ఇచ్చి లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలని కోరారు. టీచర్లు లలిత, భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి, రాజమణి, పద్మ, సునీత పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలను నర్సాపూర్(జి) పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరికి మిట్టపల్లి రాజేందర్, నరేందర్ మద్దతు తెలిపారు.

పుల్వామా అమరులకు నివాళి



ఖానాపూర్‌లో కొవ్వొత్తులతో నాయకుల నివాళి

ఖానాపూర్: పుల్వామా అమవీరులకు మంగళవారం హిందు వాహిని ఆధ్వర్యంలో నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. భూమేశ్, అన్నపెన్న సాయి, భీమేశ్, తరుణ్, యశ్వంత్ ఉన్నారు.

భైంసా: పుల్వామా ఘటనలో అమరులైన జవాన్లకు బాసరలో నాయకులు ఘన నివాళులర్పించారు. మంగళవారం సర్పంచ్ లక్ష్మణ్‌రావ్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీ, మాజీ ఉపసర్పంచ్ షేక్ సలాం, మైనార్టీ విభాగం అధ్యక్షులు షానవాజ్, నాయకులు ఉన్నారు. వ్యాసపురి రైల్వే హోటల్ యూనియన్ సభ్యులు రైల్వేస్టేషన్ నుంచి శివాజీచౌక్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

కుంటాల: పుల్వామా దాడిలో అమరులైన సైనికులకు మంగళవారం కుంటాలలో నివాళులర్పించారు. సంతోశ్‌కుమార్, ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో మంగళవారం పలువురు నాయకులు పుల్వామా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా గోరక్షక్ జట్టి వెంకటేశ్, ఖానాపూర్ ప్రఖండ సంయోజక్ టి.రాజశేఖర్, బొట్టు శ్రీను, లోకేశ్, శివ, శ్రీధర్, ముకేశ్ తదితరులు ఉన్నారు.

వాలెంటెన్స్ డే బహిష్కరించాలి

నిర్మల్‌చైన్‌గేట్: మన దేశ సంస్కృతే ముద్దని.. విదేశి సంస్కృతి అయిన వాలెంటెన్స్ డేను బహిష్కరించాలని హిందువాహిని జిల్లా మహిళ ఆయామ్ దివ్య అన్నారు. మంగళవారం హిందు వాహిని జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు. హిందువాహిని నాయకులు అనన్య , కావ్య, హిందూ వాహిని జిల్లా సహ సంయోజక్ కందుల హరీశ్, పట్టణ అధ్యక్షులు శంకర్, అజయ్, పవన్ పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: ప్రేమికుల రోజును బహిష్కరించాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కొట్టురి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ప్రేమికుల రోజును బహిష్కరించాలని కోరుతూ సంబంధిత కరపత్రాలను దహనం చేశారు. నిర్మల్ పట్టణ కన్వీనర్ జుమేరత్ సాయిచరణ్, రిత్విక్ రాథోడ్, కరణ్, మధుకర్, దినేశ్ పాల్గొన్నారు .

కఠిన చర్యలు తీసుకోవాలి

మామడ: దిమ్మదుర్తి అటవీక్షేత్ర పరిధిలో నుంచి అక్రమంగా కలప తరలిస్తున్న వారిపై అటవీ అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు ముత్యంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దిమ్మదుర్తి అటవీక్షేత్ర అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మామడ ఎంపీటీసీ నవీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాపురెడ్డి, సత్యచంద్రకాంత్, జమాల్, సురేందర్‌గౌడ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

డైరీ ఆవిష్కరణ

నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణ డివిజనల్ అకౌంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2023 డైరీని పే అండ్ అకౌంట్ ఆఫీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా పేఅండ్‌అకౌంట్ ఆఫీసర్ ఎం.వెంకటరమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డివిజనల్ అకౌంట్ ఆఫీసర్ చంద్రశేఖర్, రోడ్లు భవనాలు డివిజనల్ ఆఫీసర్ స్వాతి, అబ్దుల్ ఖలీద్, అబ్దుల్ కరీం, నర్సయ్య, బాలరాజు పాల్గొన్నారు.

ముందస్తు జన్మదిన వేడుకలు

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే)లో మంగళవారం మంత్రి ఐకేరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇటీవల గ్రామ సర్పంచ్ హైమావతి కుమార్తె వివాహం కావడంతో మంగళవారం మంత్రి వచ్చి వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈనెల 16న మంత్రి ఐకేరెడ్డి జన్మదినం నేపథ్యంలో మందస్తుగా వేడుకలు నిర్వహించారు. జెడ్పీటీసీ రాజేశ్వర్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, మండలాధ్యక్షుడు క్రిష్టారెడ్డి, అల్లోల సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజు, సురేశ్ పాల్గొన్నారు.

సన్మానం

ఖానాపూర్: బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీతో పాటు అదనపు కలెక్టర్ హేమంత్ బొర్కడేలను ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ రత్నాకర్‌రావు శాలువాతో సన్మానించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

భైంసాటౌన్: రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన తానూర్ తహసీల్దార్ వెంకటరమణను భైంసా పట్టణ పద్మశాలిసంఘ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. భైంసాలోని స్థానిక సంఘ భవనంలో వారిని సత్కరించారు. సంఘం పట్టణాధ్యక్షులు మహేశ్, గౌరవ సభ్యులు కాశీరాం, కృష్ణదాస్, వెంకటేశ్ తదితరులున్నారు.

చెక్కు పంపిణీ

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీ గ్రామానికి చెందిన మసూద్‌బేగ్ గుండెపోటుతో మరణించాడు. ఆయన రాష్ట్ర సహకార విజయ డెయిరీ కేంద్రానికి పాలు పోసేవారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదు వేల చెక్కును డెయిరీ మేనేజర్ దస్రూనాయక్ అందజేశారు. సూపర్‌వైజర్ రమేశ్, గజ్వేరి భూమన్న ఉన్నారు.

'జర్నలిస్ట్‌పై దాడి హేయమైన చర్య'

ఖానాపూర్: ప్రజాప్రతినిధి ముసుగులో ఉన్న ఓ రియల్టర్ జర్నలిస్ట్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్ట్‌పై దాడి చేసిన ఎంపీపీ ప్రీతంరెడ్డి, అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. రాచమల్ల అశోక్, షమీ, నవీన్ తదితరులు ఉన్నారు.

ఆయుష్మాన్‌భారత్ సద్వినియోగం చేసుకోవాలి

ఖానాపూర్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్‌కార్డు నమోదు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీఎస్‌సీ కేంద్రం నిర్వాహకుడు ఆసం భీమేశ్ కోరారు. మంగళవారం బావాపూర్(కె), కొత్తపేట, గోసంపల్లె కేంద్రాల్లో సిబ్బందితో కలిసి నమోదు కార్యక్రమం చేపట్టారు.

పారితోషికం ఇవ్వాలి

దస్తురాబాద్: పశుసంవర్థక శాఖ పరిధిలో పని చేస్తున్న పశుమిత్రలకు సరైన పారితోషికం అందించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో పశుమిత్ర సంఘం సభ్యులు తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి,ప్రగతి, కళావతి, శ్రావణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని పిప్రి గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.12లక్షలతో సీసీ రోడ్డు పనులను మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ కన్వీనర్ శ్యాంసుందర్, భోజన్న, అనిల్, సాయన్న, ప్రశాంత్ ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఖానాపూర్: మండలంలోని ఎర్వచింతల్ ఆంజనేయస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. అర్చకులు విష్ణుభట్ల రాజశేఖరశర్మ పూజలు చేశారు. రవి, హమ్మునాయక్, ధన్‌రాజ్, ప్రకాశ్, సుమన్, రవి, సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలో ఈనెల 11న ప్రారంభమైన ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం ముగిశాయి. సోమవారం రాత్రి ఖానాపూర్ సాంస్కృతిక కళా సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. రాజేందర్, నాగేందర్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపన కార్యక్రమాలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని కాల్వ గడ్డలో నిర్మించిన శివాలయంలో ఈనెల 16 న విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారు. మంగళవారం గణపతిపూజ, హోమాలు, 108 కలశాలచే మహాస్నపనం, పట్టణంలో వీధుల గుండా విగ్రహ ఊరేగింపు నిర్వహించారు. కౌన్సిలర్లు నరేందర్, మేడారం అపర్ణ-ప్రదీప్ దంపతులు, అశోక్, వీరార్జున్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఓలాలో శ్రీశ్రీశ్రీ విఠలేశ్వర-రుక్మాబాయి స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం చండీహోమంతోపాటు శాంతిపఠనం, మండపారాధన, హారతి, మంత్ర పుష్ప ప్రసాద వితరణ కార్యక్రమాలను భగవన్ జోషి ఆధ్వర్యంలో నిర్వహించారు.

అటెన్షన్ ప్లీజ్.. స్తంభం తొలగించరూ



లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ గ్రామంలో ఎస్సీవాడలో సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేశారు. రోడ్డుకు మధ్యలో స్తంభం ఉండటంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ వచ్చిపోయే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం తొలగించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: శివకుమార్, లోకేశ్వరం విద్యుత్ ఏఈ, **ఫోన్:** 9440811710

నేడు సమావేశం

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఉంటుందని ఎంపీడీవో మోహన్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీపీ పద్మ అధ్యక్షత న నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తరలి రావాలని కోరారు.